

# మృతిని కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు పంపిణీ

-గాయత్రి బ్యాంక్ సేవలు అభినందనీయం - పట్టణ సిఐ వరగంటి రవి



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శనివారం 05-4-2025 పేజీలు : 6

# తీరుమారని బస్టాండ్

**పలుమార్లు అధికారులకు విన్నవించిన కానీ పట్టించుకోని వైనం**

**విచ్చలవిడిగా బస్టాండ్ లో ప్రైవేటు వాహనాల పార్కింగ్**

**జరగరానిది జరిగితే ఎవరు బాధ్యులు ఆర్టీసీ తీరుపై మండిపడుతున్న ప్రయాణికులు**




బస్ స్టాండ్ ఇన్ గేట్ ముందు రోడ్డు ముందుకు వచ్చిన దుకాణాలు

**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ లో నిత్యం వేలాది మంది ప్రయాణికుల రద్దీతో ఉంటుంది. ఓవైపు బస్టాండు ఇన్ గేటు ముందు ఇరుగ్గా ఉండటం వల్ల వచ్చి వెళ్లే బస్సులకు చాలా అంతరాయం కలుగుతుంది అలాగే బస్టాండ్లో ముందు బస్టాండ్ ముందు భాగంలో చిరు వ్యాపారస్తులు వారి వారి వ్యాపారాలను కొనసాగిస్తూ రోడ్డును ఆక్రమణ చేసి ముందుకు వచ్చి ఉండడం వల్ల ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీనికి తోడుతోపాటు బస్టాండ్ ఇన్ గేటు ముందు ఆటోలను ఆపుతూ తీవ్ర ట్రాఫిక్ అంతరాయాన్ని కల్పిస్తున్నారు, కానీ అటు ట్రాఫిక్ పోలీస్ వాళ్ళు ఇటు ఆర్టీసీ వాళ్ళు పట్టించుకోని వైనం.ప్రయాణికుల సంక్షేమమే తమ ధ్యేయమని ప్రకటించుకునే ఆర్టీసీ ప్రయాణికులకు సదుపాయాలు కల్పించడంలో విఫలమవుతుంది.వేసవికాలంలో త్రాగునీరు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చివరకు దుకాణంలో 20 రూపాయలతో వాటర్ బాటిల్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. బస్టాండ్ లో వాటర్ బాటిల్స్ బ్రాండెడ్ చాటున ఒక,రెండు అక్షరాలు మార్చి అమ్మకాలు జరుపుతున్నారు. వీటిపై మా ప్రజా జ్యోతిలో కథనాన్ని ప్రచురించినా కానీ ఇప్పటివరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరో వైపు చూస్తే బస్టాండ్ ప్రాంగణంలో ప్రైవేటు వాహనాలకు పార్కింగ్కు అడ్డాగా మారింది. బస్టాండ్ ఆవరణంలో బైకులు కార్లు తదితర ప్రైవేట్ వాహనాల రాకపోకలు పార్కింగ్ నిషేధం ఉన్నప్పటికీ కొందరు తమ వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయడంతో బస్సుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. బస్టాండ్ ప్రాంగణాన్ని పార్కింగ్ అడ్డా చేసుకొని ఇష్టానుసారంగా ప్రతిరోజు తమ వాహనాలను నిలుపుతుండటంతో బస్సులు బస్టాండ్ లోకి వెళ్లడానికి అధిక సమయం పడుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.కొంతకాలంగా ఇది తంతు జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు అని పలువురు మండిపడుతున్నారు. బస్టాండు ప్రాంగణంలో బస్సుల కన్నా ప్రైవేటు వాహనాల సందడి ఎక్కువ కనిపిస్తూ ఉంటుంది అని ప్రయాణికులు వాపోతున్నారు. అడ్డదిడ్డంగా ప్రైవేటు వాహనాలు వస్తుండడంతో బస్టాండ్కు వచ్చే ప్రయాణికులు కూడా తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు.ఇలా పార్కింగ్ చేయడం వలన బస్టాండ్ లో ప్రయాణికులకు ఏమైనా జరగ రానిది జరిగితే వారికి ఎవరు బాధ్యులు ఇలాంటి వాటిపై తగు శ్రద్ధ తీసుకొవాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు.




బస్ స్టాండ్లో బయటకు వెళ్లే దారిలో రోడ్డు పై నిలిపిన ఆర్టీసీ బస్

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మల్లాపూర్ ఏప్రిల్ 04,ప్రజాజ్యోతి:**
మండలంలోని వేంపల్లి శివారులో గురువారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మల్లాపూర్ కి చెందిన సూర దివాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. దివాకర్ గురువారం ఉదయం ద్విచక్ర వాహనం పై రాయికల్ మండలంలోని కొత్తపేట్ గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి రాత్రి 8:30సమయంలో మల్లాపూర్ వస్తుండగా వేంపల్లి శివారులో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఏపి 11 ఏబి 3694 గల బజాజ్ ప్లాటిన పై ఒంగోలు కి చెందిన రమేష్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ సూర దివాకర్ ను ఢీకొట్టగా తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బండారు రమేష్ ప్రస్తుతం మూటపెల్లిలో వున్నట్లు విచారణలో తేలింది. మృతుడి భార్య సూర విజయలక్ష్మి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.రాజు తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్న బిజెపి

- ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి..
- గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలి..
- గాగిరెడ్డిపల్లె పాదయాత్రలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..

3 లో..



# ముస్త్యాల గ్రామంలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అభియాన్ నిర్వహణ

**రామగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ముస్త్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అభియాన్ నిర్వహించారు. ఏఐసీసీ, టీపిసీసీ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలతో ఈ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్యాట్టారు.స్థానిక మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, రామగిరి లావణ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కాంగ్రెస్ %జుఖితీఎ% రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ముస్త్యాల గ్రామ వీధుల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశాన్ని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సుందిళ్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి, నాయకులు విజేందర్ రెడ్డి, పోతరాజు, రామగిరి నాగరాజు, యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి



సుందిళ్ల సురేష్, మాజీ వార్డ్ మెంబర్ రక్షిత్, సుందిళ్ల రాము, రామగిరి రాజనర్సు, కంది శ్రీనివాస్, పిట్టల మల్లేశ్, రికుంట్ల పుల్లయ్య, పోతం నవీన్, గోషిక రవి, కన్నం సంపత్, శ్యామ్ సుందర్, ఆత్మకూరి తిరుపతి, సదానందం, సుందిళ్ల రాజు, విజయ్, చిట్యాల ప్రవీణ్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో "శుక్రవారం సభ"లు





**చొప్పదండి ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రాగంపేట-3 అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత అనే మహిళకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తినుబండారాల గురించి, ఐ ఎఫ్ ఎ టాబ్లెట్ల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ నర్సింగరాణి, సూపర్వైజర్ శశి కిరణ్మయి, ఏఎన్ఎంలు శోభారాణి, రాజేశ్వరి, అంగన్వాడిటీచర్ఎల్లమ్మతదితరులుపాల్గొన్నారు. **ఆర్నకొండలో...** ఆర్నకొండ- 1, నోముల రాజయ్య పల్లి అంగన్వాడి కేంద్రాల్లో కూడా "శుక్రవారం సభ"లు నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని, దీక్షిత, తేజ అనే మహిళలకు సీమంతం నిర్వహించారు. ఎం ఏ ఎం పిల్లల తల్లులకు బాలామృతం గురించి వివరించారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లల పెరుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎం.లక్ష్మి, కే సరోజ, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ కార్యకర్త రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ సందర్శించిన రేవెల్లి పాఠశాల విద్యార్థులు

**చొప్పదండి, ఏప్రిల్ 4( ప్రజా జ్యోతి):** విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి బాధ్యతాయుత పౌరులుగా తయారు చేసి, సత్ పౌరులుగా తీర్చిదిద్దాలనే సాంఘిక శాస్త్ర అధ్యయన లక్ష్యాలలో భాగంగా రెవెల్లి పాఠశాల విద్యార్థులు సాంఘిక శాస్త్రఉపాధ్యాయులు,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్, హెచ్ఎం ఆనందం ఆధ్వర్యంలో చొప్పదండి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ని సందర్శించారు.ఎఫ్ఐఆర్ నమోదు,లాకప్,విచారణ, నిందితుల అరెస్ట్, బ్లూ కోర్ట్ సర్వీసెస్ వంటి పలు విషయాలపై పోలీస్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆకతాయిలు అమ్మాయిలను వేధించినా, గృహహింసకు గురైనా, చట్టేతర కార్యక్రమాలను నివేదించడానికి లేదా ఎలాంటి అత్యవసర పరిస్థితులలోనైనా పోలీసుల తక్షణ సహాయం కోరడానికి డయల్



100 కి కాల్ చేయాలన్నారు.సైబర్ మోసాలకు ఎక్కువగా పాఠశాల, కళాశాల విద్యార్థులే గురవుతున్నందున 1930 కి 24 గంటల లోపు ఫోన్ చేసి కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

# హార్వెస్టర్ ఆపరేటర్లకు అవగాహన

**చొప్పదండి, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం హార్వెస్టర్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాసంగి వరి కోతల సందర్భంగా బ్లోయెర్ స్పీడ్ 18 నుండి 19 ఆర్పీఎం పెట్టి వరి పంటను కోయాలని కోరారు. దీంతో తాలు, తప్ప లేకుండా పరిశుభ్రంగా రైతులు పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావచ్చని తెలిపారు. కార్యక్రమంలో తాహసిల్దార్ నవీన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, ఏపీఎం నర్మదా, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.



# లొంక కేసారం గ్రామాభివృద్ధికి మంత్రికి వినతి



**రామగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**
లొంక కేసారం గ్రామాభివృద్ధి నిమిత్తం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వీరగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలో రహదారుల అభివృద్ధి, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి అంశాలు వినతిపత్రంలో పొందుపరచారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలని కోరుతూ సమర్పించిన వినతిపత్రానికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. అవసరమైన నిధుల్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సందీప్, రమేష్ కన్న, ఇరుగురాళ్ల రవి పాల్గొన్నారు.

# అందమైన చేతి వ్రాతతో విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు

**అంతర్జాతీయ చేతివ్రత నిపుణులు డిసతీష్**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 4ఃకాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లె గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వారానికో వ్యక్త కార్యక్రమంలో భాగంగా చేతిరాతరాయడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ప్రతిభ కనబరిచినఐదుగురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్ కొంకటి శ్రీవాణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ



**రామగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో మానవతా సేవగా నిత్యవసర సరుకుల పంపిణీ చేపట్టారు. అర్జీ టు ఏరియాలోని వకీల్‌పల్లికి చెందిన సీనియర్ అసిస్టెంట్ గడ్డం సతీష్, జయశ్రీ దంపతుల కుమారుడు రేయాన్ష్ జన్మదినం సందర్భంగా, కల్వచర్ల గ్రామంలో నివాసముంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నెలరోజులకు సరిపడే నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి యువ బలగం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. పేదవారి కోసం సహకారం అందిస్తున్న దాత గడ్డం సతీష్ దంపతులకు, యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు మేకల మారుతి యాదవ్, బుడిగే క్రాంతి, పాశం శ్రీనివాస్, అంబటి చిరంజీవి, సంధి శ్రీనివాస్ రెడ్డి, కొట్టే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్

**చొప్పదండి ,ఏప్రిల్4( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం లోని జడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో ఏక్ బారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యతను పెంపొందించుటకు, భారతదేశంలోని ప్రజలందరూ ఒకటేనని అందరూ ఐకమత్యంతో ఉండుటకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులమత ప్రాంత భేదాలు వదిలి ప్రజలందరూ సామరస్యంగా ఉండుటకు ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. ఏక్ బారత్ శ్రేష్టభారత్ కార్యక్రమ కన్వీనర్ సుంకే ఉమాదేవి మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం పాటించుటకు ఒక రాష్ట్రం యొక్క భాష సంస్కృతి సాంప్రదాయాలను ఆచార వ్యవహారాలను ఇంకొక రాష్ట్రం గౌరవిస్తూ ఆచరించాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అని వివరించారు. రాష్ట్రాల మధ్యల సమన్వయం పరస్పర సహకారం కొనసాగించుటకు ఈ కార్యక్రమాన్ని రూపొందించారని, సర్దార్ వల్లభాయ్ పటేల్ 140 వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31, 2015 నుండి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహిస్తుందని తెలిపారు. మన తెలంగాణ ప్రభుత్వం ను హర్యానా ప్రభుత్వంతో జతచేయడమైనదని, దీని ద్వారా హర్యానా రాష్ట్రంలోని భాష సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను తెలంగాణ




రాష్ట్ర ప్రజలు గౌరవించాలని ఆచరించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని భాష సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు హర్యానా రాష్ట్ర ప్రజలు గౌరవించాలని ఆచారాలను అలవర్చుకోవాలని తెలిపారు. దీని ద్వారా వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం పరస్పర సహకారం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్, గట్టు శ్రీవాణి, మాధవరపు శారద, సముద్రాల అంజయ్య, సంగనభట్ల సురేందర్, సుంకే ఉమాదేవి, బండపల్లి మల్లికార్జున్ ,సి ఆర్ పి లు సురేందర్, రమేష్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్న బిజెపి

**ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి..**

**గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలి..**

**గాగిరెడ్డిపల్లే పాదయాత్రలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్..**



**చిగురుమామిడి ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వ్యవహరిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరాల రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ తెల్ల దొరల నుండి అహింస పద్ధతిలో పోరాడి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మన అందరికీస్ఫూర్తి ప్రదాత అని,భారతదేశ ప్రజలకు ఏం ఇబ్బంది కలగకుండా ఉండడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర ఫలాలు అందాలంటే రాజ్యాంగం రక్షించబడాలన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీని స్మరించుకుంటూ జై బాపు,రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఎస్సీ వర్గీకరణ చేసాం,బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.నవాబుపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మండల ఇన్చార్జ్ గడ్డం విలాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,వంగరమల్లేశం,మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నరాల రాజయ్య,పూదరి వేణు గౌడ్,వడియాల సుధాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందేమేకల పరుశరాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,మాజీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి,అందే సురేష్,బోయిని నరేష్,బోయిని వంశీకృష్ణ,గట్టు ప్రశాంత్,పోటు మల్లారెడ్డి,బొమ్మగాని పరశురాములు,కలవల రాజేశ్వర్ రెడ్డి,దారవేణి మొండయ్య, దయ్యాల సమ్మయ్య, బొమ్మగాని వెంకటేశం,కొక్కిస రాజు,సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బొమ్మగాని రాజు గౌడ్,గట్టు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరామర్శ



**కొనరావుపేట,ఏప్రిల్4(ప్రజాజ్యోతి):** ఈరోజు కరీంనగర్ లో ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న కరీంనగర్ డైరీ చైర్మన్ చలిమేడ రాజేశ్వర్ రావు ను పరామర్శించిన కొనరావుపేట మాజీ జెడ్పిటిసి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెన్నమనేని శ్రీ కుమార్ తో పాటు డివైస్ ఓ రామదాసు గారు ఉన్నారు.

# నేటి సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**పిఆర్‌టియు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**గురువు లేనిదే విద్యార్థి లేడు**

**పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేది పాఠశాల ఉపాధ్యాయుడు మాత్రమే**



**జగిత్యాల టౌన్,ఏప్రిల్4, (ప్రజాజ్యోతి):** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగులపేట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నల్ల శంకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలు హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని వారన్నారు ఈ సందర్భంగా నల్ల శంకర్ సేవలను వారు కొనియాడారు అనంతరం శంకర్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేశం మాజీ ఎంపీపీ నారాయణ రెడ్డి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహారావు పి ఆర్ టి యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి పి ఆర్ టి యు నాయకులు కోగిల కృష్ణ,అబ్దుల్ వాజిద్ అడ్లగడ్డ శ్రీనివాస్,ధర్మోదీప్ సర్తాజ్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధికారి కే రాము

**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి):** తేది 4-4- 2025 శుక్రవారం రోజున నూతనంగా పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్లకు గణితం ,జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టుల వారిగా జిహెచ్ఎస్ వీక్లీ బజార్ స్కూల్ నందు రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి డిఈఓ కే. రాము సందర్శించి సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇట్టి శిక్షణ తీసుకుంటున్న ఉపాధ్యాయులంతా (ఎల్ఐపి )అభ్యసన అభివృద్ధి కార్యక్రమాన్ని తప్పకుండా పాఠశాలల్లో అమలు చేయాలని ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో విద్యార్థులలో కనీస సామర్థ్యాలు (మినిమం లెవెల్స్ ఆఫ్ లర్నింగ్) సబ్జెక్టు వారిగా, తరగతులవారిగా రాబట్టాలని ఇందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆశించిన ఫలితాలు సాధించి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు ఏ పద్ధతిలో బోధిస్తే ప్రయోజనకరంగా ఉంటుందో ఆ పద్ధతిలో బోధిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడాలని సూచించారు . ఇట్టి కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మహేష్ సంబంధిత ఆర్పీలు, కోర్సు డైరెక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.



# లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

**చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి**

**ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ కృష్ణప్రియ**





**సుల్తానాబాద్, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి ):** లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్వప్న కాలనీ పాఠశాలలో తేజస్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు మాటేంటి గట్టయ్య చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వల చేసిన అనంతరం.. మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా తీర్చిదిద్దుతుందని విద్యార్థులు విద్యా బుద్ధులతో పాటు క్రీడాల రంగాలలో రాణిస్తున్నారని జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా క్రీడాకారులను తీర్చి దిద్దుతున్నామని అంతేకాకుండా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు చిన్నతనం నుండే పండుగల పై అవగాహన కల్పిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా తమ పాఠశాల ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు సెల్ ఫోన్ కు బానిసలుగా మారుతున్నారని సెల్ ఫోన్ ను ఎంత దూరం ఉంచితే అంత మంచి భవిష్యత్తు లభిస్తుందని అన్నారు. అనంతరం తమ విద్యార్థులు సాధించిన విజయాలను చదివి వినిపించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందించారు. పాఠశాలలో విద్యార్థులు నేర్పుతున్న ఉపాధ్యాయునిఉపాధ్యాయులకు సైతం మెమోటోలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృత కార్యక్రమాలు ఉరూతలు దించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులపాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా**

**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్**



**పెద్ద పల్లి జిల్లా ప్రతినిధి, (ప్రహజ్యోతి), ఏప్రిల్ - 04:** పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని కటికెనపల్లి, మేడారం గ్రామాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పర్యటించి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ప్రజలంతా మంచి భోజనం చేయాలనే సంకల్పంతో సన్న బియ్యం సరఫరా ప్రారంభించడం జరిగిందని, ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మేడారం గ్రామంలో అవసరమైన రోడ్డు, డ్రైయిన్ వంటి మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా తాను స్వయంగా బాధ్యత తీసుకుంటున్నానని ప్రభుత్వ విప్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలంలో 2 వేల 300 మంది రైతులకు వానాకాలంలో 7 కోట్ల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని, ప్రస్తుత యాసంగి సీజన్ లోను అదే విధంగా ఎటువంటి కోతలు లేకుండా బోనస్ చెల్లించి సన్న వడ్లు కొనుగోలు చేస్తామని అన్నారు. ధర్మారం మండలంలో 36 వేల సిలిండర్ లను 500 రూపాయలకే రూ.7 కోట్ల సబ్సిడీ భరించి సరఫరా చేసామని అన్నారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ వకీల్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు



**రాయికల్ ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డెర కాలనీ గ్రామం అంగన్వాడి కేంద్రం లో రాయికల్ సెక్టర్ సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసి, పిల్లలకు బరువులు, ఎత్తులు, జబ్బ కొలతలు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరిస్తూ, పోషకాహారం గురించి చిరుధాన్యాలు, ఆకుకూరలు పాలు పండ్లు మిల్లెట్స్ గూర్చి వాటి యొక్క ప్రాముఖ్యత, పోషక విలువల గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, ఆయా లక్ష్మి, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసేడు లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**ఇల్లందకుంట,ఏప్రిల్04( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం లోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భోగం సాయిరాం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షురాలు కోడం రజిత - శ్రీనివాస్ హాజరయ్యారు... మొదట అంబేద్కర్, గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని గ్రామస్తులందరితో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.. నాయకులు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్రీయ పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, మండల మైనార్టీ సెల్ అగ్ర్ పాషా, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి బొమ్మడి సతీష్,మాజీ సర్పంచ్ బుర్ర రమేష్ వంగ రామకృష్ణ, కురిమిండ్ల చిరంజీవి,రెడ్డి సారంగం,శేఖర్,భోగం చిరంజీవి,గపూర్,ఇతర కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

